# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 5

సోమవారం, మే 12, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు సాగర్‌కు సుందరీమణులు

### విజయవిహార్‌లో ఫొటోషూట్.. బుద్ధవనంలో ధ్యానం

హైదరాబాద్- న్యూస్‌టుడే, నాగార్జునసాగర్: నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును మిస్‌వరల్డ్ పోటీదారులు సోమవారం సందర్శించనున్నారు. బుద్ధ జయంతి రోజే ఈ సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం విశేషం. వీరు సాయంత్రం 5 నుంచి రాత్రి 7 వరకు ఇక్కడ పర్యటిస్తారు. విదేశాల్లోని బౌద్ధ పర్యాటకుల్ని ఆకర్షించడం లక్ష్యంగా అధికారులు బుద్ధవనాన్ని ఎంపిక చేశారు. శనివారం సాయంత్రం మిస్‌వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభం కాగా.. పోటీదారులు



2లో

# ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్': భారత సైన్యం

ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని భారత సైన్యం వెల్లడించింది. తాము చేపట్టిన ఆపరేషన్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5, పాక్‌లోని 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసినట్లు తెలిపింది.

"పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా బదులివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరైన రీతిలో జవాబు చెప్పాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం. సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించాం. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు చనిపోయారు. ఆ దాడులతో పాకిస్థాన్ వణికిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడింది. అనంతరం తగిన మూల్యం చెల్లించుకుంది. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా ఉగ్రస్థావరాలపై దాడిలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసీ-814 హైజాకర్లు, పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు హతమయ్యారు.




వీరిలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు" అని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

### 40 మంది పాక్ సైన్యం మృతి!

"ఈ నెల 8, 9వ తేదీ రాత్రి భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ యత్నించింది. డ్రోన్లు, మానవరహిత విమానాలు మనవైపు దూసుకొచ్చాయి. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై బలమైన దాడులు నిర్వహించాం. గగనతలం నుంచి భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించాం. లక్ష్యాల సాధనలో భారత్‌వైపు ఎలాంటి నష్టం లేకుండా దాడులు చేశాం. భారత్‌వైపు వచ్చిన ప్రతి డ్రోన్‌ను నిర్వీర్యం చేశాం" "లాహోర్, గుజ్రన్‌వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసం చేశాం. డ్రోన్ల దాడుల సమయంలో పాకిస్థాన్ పౌరవిమానాలనూ ఆకాశంలోకి అనుమతించింది. పరిస్థితి గమనిస్తూ.. కచ్చితమైన లక్ష్యాలతో పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నాం" అని డీజీఎంవో స్థాయి అధికారులు పేర్కొన్నారు.

# నేటి నుంచి మరో 25 చోట్ల స్లాట్

**భారీగా రిజిస్ట్రేషన్లు ఉన్న 3 చోట్ల అదనపు సిబ్బంది**

**చెట్ల కింద నిరీక్షణకు దశల వారీగా తెర: మంత్రి పొంగులేటి**



హైదరాబాద్: ఎదురు చూపులకు తెర దించుతూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అమల్లోకి తీసుకొచ్చిన స్లాట్ విధానాన్ని సోమవారం నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి తేనున్నారు. గత నెల 10 నుంచి 22 చోట్ల పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చినట్లు గుర్తించి ఈ పద్ధతిలో ముందుకు వెళ్లాలని అధికారులు నిర్ణయించారు. స్లాట్ విధానంలో రోజుకు 45 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా పరిమితి విధించారు. పెద్ద కార్యాలయాల్లో ఈ సంఖ్యకు రెండింతలకు పైగా ఒత్తిడి ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఉప్పల్, మహేశ్వరం, మంచిర్యాలల్లో అదనంగా ఒక్కో సబ్ రిజిస్ట్రార్, సిబ్బందిని నియమిస్తున్నారు. దీనికితోడు సమీప ప్రాంతాల్లో ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల విలీనం చేపడుతున్నారు. పైలట్ కింద ఇప్పటికే చంపాపేట, సరూర్‌నగర్ కార్యాలయాలను ఏకీకృతం చేశారు. స్లాట్ నమోదు చేసుకుంటే రద్దీని బట్టి ఏ కార్యాలయానికి వెళ్లాలో వినియోగదారుకు కంప్యూటర్ ద్వారా ఎస్ఎంఎస్ పంపిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా ఏకీకృత సేవలను షాద్‌నగర్-ఫరూక్‌నగర్, సిద్దిపేట అర్బన్-సిద్దిపేట రూరల్ కార్యాలయాల్లో అమలు చేయనున్నారు.

### అమల్లోకి వచ్చేది ఇక్కడే...

హైదరాబాద్ రిజిస్ట్రార్ కార్యాలయం, హైదరాబాద్ దక్షిణ, నారపల్లి, ఘట్‌కేసర్, మల్కాజిగిరి, ఉప్పల్, కాప్రా, బీబీనగర్, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, గజ్వేల్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, జనగామ, ఘన్‌పూర్, నర్సంపేట, కల్వకుర్తి,

- మిగతా 2వ పేజీలో

# శిమ్లా ఒప్పందం నుంచి విరమించుకున్నారా!

**కేంద్రాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్**

**పార్లమెంటును సమావేశపరచండి**

**ప్రధానికి రాహుల్, ఖర్గే లేఖలు**



దిల్లీ: భారత్-పాక్ కాల్పుల విరమణలో అమెరికా పాత్రపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కశ్మీర్ అంశంపై శిమ్లా ఒప్పందాన్ని విస్మరించి మధ్యవర్తిత్వానికి మూడో పక్షాన్ని అనుమతించారా అని ప్రశ్నించింది. ఆపరేషన్ సిందూర్ వివరాలను తెలియజేయాలని డిమాండ్ చేసింది. ఈ అంశాలపై తక్షణం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీలు ప్రధానికి వేర్వేరుగా లేఖలు రాశారు. కశ్మీర్ అంశాన్ని కేంద్రం అంతర్జాతీయం చేసిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ మండిపడ్డారు. "ఏ షరతులపై కాల్పుల విరమణను ప్రకటించారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతమవ్వవని హామీ ఏమిటి" అని ఆయన ప్రశ్నించారు. "శిమ్లా ఒప్పందాన్ని విరమించుకున్నామా? మూడో పక్షం మధ్యవర్తిత్వానికి అవకాశం ఇచ్చామా?. భారత్, పాక్ మధ్య దౌత్య మార్గాలు తిరిగి ప్రారంభమవుతాయా" అని కేంద్ర ప్రభుత్వంపై 'ఎక్స్'లో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రశ్నలు సంధించారు. అఖిలపక్ష సమావేశానికి విపక్షాలిచ్చిన పిలుపును రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ సమర్థించారు. అయితే సమావేశానికి ప్రధాని హాజరైతేనే విపక్షాలు పాల్గొనాలని అన్నారు.

### మోదీ చాణక్యనీతిని ప్రదర్శించారు: భాజపా

ప్రధాని మోదీ చాణక్యనీతిని ప్రదర్శించి దౌత్యపరంగా పాకిస్థాన్‌ను ఒంటరి చేశారని భాజపా పేర్కొంది. సింధూ జలాల నిలిపివేతతో పాకిస్థాన్‌ను ఆర్థికంగా దెబ్బకొట్టారని తెలిపింది. "భారీ నష్టాలను చవిచూసిన తర్వాత పాకిస్థాన్ చర్చల కోసం భారత్‌కు విజ్ఞప్తి చేసింది. కేవలం 72 గంటల్లోనే మోదీ నిర్ణయాత్మక నాయకత్వం.. పాకిస్థాన్‌ను ఒంటరి చేసింది" అని భాజపా జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు.

# సిందూరం తుడిచేసిన వారిని శిక్షించాం

**ఆపరేషన్ సిందూర్‌పై రాజ్‌నాథ్.. అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించాం: వాయుసేన**

**పాక్ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చాం**

**కీలక యుద్ధ స్థావరాలను పేల్చేశాం**

**రక్షణ శాఖ ప్రకటన**

**కశ్మీర్‌పై పరిష్కారానికి పాటుపడతా: ట్రంప్**

**సరిహద్దుల్లో ప్రశాంతత.. నేడు డీజీఎంవోల చర్చలు**

దిల్లీ: ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం తన పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండిలోనూ గర్జించిందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి ద్వారా అనేక కుటుంబాల సిందూరాన్ని తుడిచేసినవారిని సైన్యం తగిన రీతిలో శిక్షించిందని చెప్పారు. ఇది కేవలం సైనిక చర్యే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని చెప్పారు. ఉగ్రవాదులతోపాటు భారత వ్యతిరేక శక్తులపై మన సైన్యం ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో సూపర్‌సోనిక్ బ్రహ్మోస్ ఉత్పత్తి, పరీక్షా కేంద్రాన్ని ఆదివారం ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించి ప్రసంగించారు. మరోవైపు సైనికాధికారులు, వైమానిక దళాధికారులు విలేకరులతో మాట్లాడుతూ- పోరులో పాక్‌ను చావుదెబ్బ కొట్టామని, భారీనష్టం కలిగించామని ప్రకటించారు. సరిహద్దుల్లో శాంతి నెలకొనడం ఆదివారం పెద్ద ఊరట.

### పాక్ స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నాం

"ఉగ్రశక్తులకు భారత్ దీటుగా బదులిస్తుంది. ఉగ్రవాదంపై పోరులో మనకున్న దృఢ సంకల్పంతోపాటు మన సైనిక శక్తిసామర్థ్యాలను ఈ ఆపరేషన్ చాటిచెప్పింది. పహల్గాం బాధితులకు న్యాయం చేకూరింది. పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదు. అక్కడి ఉగ్ర స్థావరాలను నాశనం చేయడమే ధ్యేయంగా ఆపరేషన్‌ను చేపట్టాం. దాయాది మాత్రం భారత



పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసింది. పౌర ప్రాంతాలు, ఆలయాలు సహా మతపరమైన ప్రదేశాలపైనా దాడులకు ప్రయత్నించింది. మన సైన్యం శౌర్య పరాక్రమాలను ప్రదర్శించడమే కాకుండా సంయమనాన్ని పాటించింది. భారత్‌లో ఉగ్రచర్యలకు పాల్పడితే పర్యవసానాలు ఎలా ఉంటాయనేది ప్రపంచమంతా చూసింది. ఇది సరికొత్త భారతదేశమని, ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు దీటైన జవాబును సరిహద్దుకు రెండువైపులా ఇస్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు" అని రాజ్‌నాథ్ చెప్పారు. ఉగ్రవాదంపై మనం చర్యలు తీసుకునేటప్పుడు ఉగ్రవాదులు, వారి పోషకులు దేశం అవతల ఉన్నా కూడా వారికి రక్షణ ఉండదని రుజువు చేశామని చెప్పారు. బ్రహ్మోస్ కేవలం ఆయుధం మాత్రమే కాదని.. అది సైనిక దళాల బలాన్ని, దేశ సరిహద్దుల్ని కాపాడుకునే సంకల్పాన్ని చాటే సందేశమని చెప్పారు. యూపీ

- మిగతా 2వ పేజీలో



# ట్రంప్‌నకు కానుకగా ఖతార్ విమానం!

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వారంలో చేపట్టనున్న మధ్యప్రాచ్య పర్యటన సందర్భంగా ఖతార్ పాలక కుటుంబం నుంచి విలాసవంతమైన 747-8 జంబో జెట్ విమానాన్ని బహుమతిగా స్వీకరించనున్నట్లు సమాచారం. అమెరికా అధికారులు దీనికి అధ్యక్ష విమానానికి (ఎయిర్‌ఫోర్స్ వన్) తగ్గట్టుగా కొన్ని హంగులు సమకూర్చనున్నారు. 2029 జనవరిలో పదవీ విరమణ చేసేవరకు ఈ విమానాన్ని ట్రంప్ 'ఎయిర్‌ఫోర్స్ వన్'కు కొత్త వెర్షనుగా ఉపయోగిస్తారు. ట్రంప్ తన పర్యటనలో భాగంగా ఖతార్‌కు వచ్చినపుడు ఈ కానుకను ప్రకటించే అవకాశముంది. దీనిపై ఖతార్ ప్రభుత్వం అధికారికంగా ఇంకా స్పందించలేదు. ఒక విదేశీ ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కానుకను అమెరికా అధ్యక్షుడు స్వీకరించడం, దాని చట్టబద్ధతపై అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకులు అబ్బాయిలకే...




**అగ్రికల్చర్‌లోనూ 9 కైవసం**

**ఇంజినీరింగ్‌లో 73.26% .. అగ్రికల్చర్‌లో 87.82% ఉత్తీర్ణత నమోదు**

**ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**ఉత్తీర్ణతలో అమ్మాయిలే మెరుగు**

హైదరాబాద్: తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్- ఎప్‌సెట్) ఇంజినీరింగ్ విభాగంలో 73.26%... అగ్రికల్చర్-ఫార్మా విభాగంలో 87.82% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండు విభాగాల్లో అబ్బాయిలే టాప్ ర్యాంకు సాధించారు. ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకులు, అగ్రికల్చర్ విభాగంలో మొదటి పదిలో తొమ్మిది ర్యాంకులను అబ్బాయిలే కైవసం చేసుకున్నారు.

ఇంజినీరింగ్‌లో అబ్బాయిలు 72.79%, అమ్మాయిలు 73.88% మంది ఉత్తీర్ణులుకాగా... అగ్రికల్చర్‌లో అబ్బాయిలు 86.29%, అమ్మాయిలు 88.32% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండింటిలోనూ అమ్మాయిల అర్హత శాతం అధికంగా ఉండటం విశేషం. ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాల ర్యాంకులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో విడుదల చేశారు. ఉత్తీర్ణులైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఎప్‌సెట్ కన్వీనర్ బి.డీన్‌కుమార్, కోకన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

### వరుసగా రెండేళ్లు ఉత్తరాంధ్ర విద్యార్థులదే తొలి ర్యాంకు

ఇంజినీరింగ్‌లో ఏపీలోని పార్వతీపురం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్ర 160 మార్కులకు 150.058 సాధించి ప్రథమ ర్యాంకు పొందాడు. ఈ విద్యార్థి ఇంటర్‌మీడియట్‌ను హైదరాబాద్‌లోనే చదివాడు. ఈ విభాగంలో 138.25 మార్కులకు పదో ర్యాంకు దక్కింది. గత ఏడాది ఎప్‌సెట్‌లో కూడా శ్రీకాకుళం జిల్లా

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 12 మే 2025

# ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకులు అబ్బాయిలకే...

(మొదటి పేజీ తరువాయి)

పాలకొండకు చెందిన సతివాడ జ్యోతిరాదిత్య 160కి 155.63 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. వరుసగా రెండేళ్లపాటు ఇంజినీరింగ్‌లో ఉత్తరాంధ్ర విద్యార్థులే తొలి ర్యాంకు సాధించడం విశేషం. అగ్రికల్చర్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి 141.68 మార్కులు సాధించి తొలి ర్యాంకు సొంతం చేసుకున్నాడు. ఈ విభాగంలో 136.49 మార్కులకు పదో ర్యాంకు దక్కింది. రెండు విభాగాల్లో టాప్ 10 ర్యాంకర్లలో ఒక్కరే అమ్మాయి ఉన్నారు. అగ్రికల్చర్ విభాగంలో మాదాపూర్‌లో చదివిన రెండ్ల బ్రాహ్మణి 138.71 మార్కులు సాధించి ఐదో ర్యాంకు సాధించింది.

**ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణత ఏటేటా కిందికి...**

ఇంజినీరింగ్‌లో గతేడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది. ఈ ఏడాది గణితం ప్రశ్నలను కఠినంగా ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. 2022తో పోలిస్తే ఈసారి 7 శాతానికిపైగా ఉత్తీర్ణత తగ్గడం విశేషం. ఎప్‌సెట్‌లో 160 ప్రశ్నలకు 180 నిమిషాల్లో సమాధానం ఇవ్వాలి. 40 మార్కులు వస్తే ఉత్తీర్ణులవుతారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కనీస మార్కుల నిబంధన వర్తించదు. మొత్తం 55,411 మంది అర్హత సాధించలేదు.

అగ్రికల్చర్-ఫార్మా విభాగంలో ఈసారి ఉత్తీర్ణత దాదాపు 2 శాతం తగ్గింది ఈ విభాగంలో 9,889 మంది కనీస మార్కులు సాధించకపోవడంతో అర్హత పొందలేదు.

**ఎప్‌సెట్‌లో గురుకుల విద్యార్థుల సత్తా**

సంక్షేమ గురుకుల సొసైటీ విద్యార్థులు ఎప్‌సెట్ ఫలితాల్లో సత్తా చాటారు. గిరిజన గురుకులాల విద్యార్థులు దాదాపు 170 మందికి వారి ర్యాంకుల ఆధారంగా జేఎన్‌టీయూ, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీతో పాటు ఇతర ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు లభిస్తాయని సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి తెలిపారు. ఇద్దరు విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు పొందారని చెప్పారు. బీసీ గురుకుల విద్యార్థులు ఇంజినీరింగ్ విభాగంలో 66 మంది, వ్యవసాయ-ఫార్మసీ విభాగంలో 35 మంది ప్రతిభ చూపించారని ఆ సొసైటీ కార్యదర్శి సైదులు పేర్కొన్నారు.

# నేటి నుంచి మరో 25 చోట్ల స్లాట్

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట, మహేశ్వరం, రంగారెడ్డి, షాద్‌నగర్, ఫరూక్‌నగర్, వనస్థలిపురం, శేరిలింగంపల్లి రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొత్తగా స్లాట్ విధానం తెస్తున్నారు.

**వచ్చే నెలాఖరు నుంచి రాష్ట్రమంతటా..**

రిజిస్ట్రేషన్ల కోసం చెట్ల కింద గంటల తరబడి నిరీక్షించే పరిస్థితికి దశలవారీగా అడ్డుకట్ట వేసేందుకు సంస్కరణలు చేపట్టినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 'పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న కార్యాలయాల్లో అదనపు సిబ్బందిని నియమిస్తున్నాం. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద సేవలు అందిస్తున్న కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను నియమించాం. వచ్చే నెలాఖరు నుంచి రాష్ట్రంలో ఉన్న 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ స్లాట్ విధానాన్ని అమలు చేస్తాం' అని తెలిపారు.

# హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు మరో అరుదైన గౌరవం



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్ట్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. ప్రసిద్ధ హార్వర్డ్ విశ్వవిద్యాలయం మన మెట్రో ప్రాజెక్ట్‌పై అధ్యయన పత్రం ప్రచురించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్ట్‌గా హైదరాబాద్ మెట్రో సాధించిన విజయాలను కేస్ స్టడీగా ప్రముఖంగా ప్రస్తావించింది. ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుంచి మేటాస్ పతనం, భూసేకరణ సమస్యలు, రాజకీయ ఒడిదొడుకుల వంటి అనేక అడ్డంకులను అధిగమించి అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో కూడిన మెగా ప్రాజెక్ట్‌గా అవతరించిందని హార్వర్డ్ అధ్యయన పత్రంలో పేర్కొంది.



# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా: కేటీఆర్

**సౌదీలో ప్రమాదానికి గురైన వ్యక్తికి పరామర్శ**

సిరిసిల్ల కలెక్టరేట్: సౌదీ అరేబియాలో ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లికి చెందిన మంద మహేశ్‌ను భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వీడియోకాల్ ద్వారా ఆదివారం పరామర్శించారు. మహేశ్ ఐదు సంవత్సరాలుగా సౌదీలో పనిచేస్తున్నారు. 15 రోజుల క్రితం అతడు ప్రయాణిస్తున్న బస్సును ఓ ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న పలువురు మృతి చెందగా మహేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రస్తుతం అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తనను స్వగ్రామానికి తీసుకువెళ్లాలని కేటీఆర్‌ను వేడుకున్నారు. ఆదివారం సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన కేటీఆర్ బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితుడితో వీడియో కాల్‌లో మాట్లాడారు. అధైర్యపడొద్దని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అక్కడున్న మనవాళ్లను ఆసుపత్రికి పంపిస్తానని, డిశ్చార్జి కాగానే స్వగ్రామానికి వచ్చేందుకు వారు అన్ని ఏర్పాట్లు చేస్తారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సిరిసిల్ల పీఏసీఎస్ ఛైర్మన్ బండి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిందూరం తుడిచేసిన వారిని శిక్షించాం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో బ్రహ్మోస్ క్షిపణులను భారత్ ఉపయోగించిందని వెల్లడించారు. ఈ క్షిపణులకున్న శక్తి ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. దీని ప్రభావం గురించి తెలియని వారెవరైనాఉంటే.. పాకిస్థాన్‌ను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఉగ్రవాదం అనేది కుక్కతోక లాంటిదని.. దానిని సరిచేయాలంటే వారి సొంత భాషలోనే బదులివ్వాలని పేర్కొన్నారు.

**కశ్మీర్‌పై కలిసి పనిచేద్దాం: అమెరికా**

భారత్-పాకిస్థాన్ దేశాలతో కలిసి కశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. సంఘర్షణతో మరణాలు, విధ్వంసం తప్ప ఏమీ ఉండదనేది రెండు దేశాల నాయకత్వాలు అర్థం చేసుకున్నందుకు గర్వంగా ఉందని 'ట్రూత్ సోషల్' మాధ్యమంలో ఆయన వ్యాఖ్యానించారు. 'ఘర్షణలు ఇంకా కొనసాగి ఉంటే లక్షలమంది అమాయక ప్రజలు చనిపోవచ్చు. కాల్పుల విరమణపై చరిత్రాత్మక నిర్ణయం తీసుకోవడానికి అమెరికా సాయం చేసినందుకు నాకు గర్వంగా ఉంది. మీ రెండు దేశాల నాయకత్వాలకు దైవం ఆశీస్సులు ఉంటాయి. మనం కేవలం చర్చలు జరపడమే కాదు.. రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకుందాం. ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న కశ్మీర్ విషయంలో పరిష్కారాన్ని అన్వేషించేందుకు మీతో కలిసి పనిచేస్తా' అంటూ పోస్ట్ చేశారు. ట్రంప్ తన తొలివిడత పాలనలో కూడా కశ్మీర్ విషయంలో జోక్యం చేసుకోవాలని అనుకున్నారు. అప్పటి భారత్, పాకిస్థాన్ ప్రధానుల వద్ద దానిగురించి ప్రస్తావించారు. తృతీయ పక్షం జోక్యాన్ని భారత్ తిరస్కరించింది. ఇప్పుడు మరోసారి ప్రతిపాదించారు. కశ్మీర్ వివాద పరిష్కారానికి చొరవ తీసుకుంటానని ట్రంప్ చెప్పడాన్ని పాక్ ఆహ్వానించింది.



**డోభాల్‌తో మాట్లాడిన చైనా విదేశాంగ మంత్రి**

విభేదాలన్నింటినీ భారత్-పాక్‌లు చర్చల ద్వారా పరిష్కరించుకుని, దీర్ఘకాలం పాటు కాల్పుల విరమణకు కట్టుబడి ఉంటాయని చైనా ఆకాంక్షించింది. రెండు దేశాల ప్రాథమిక ప్రయోజనాల పరిరక్షణకు, అంతర్జాతీయ సమాజ ఆకాంక్షలు నెరవేరడానికి ఇది అవసరమని పేర్కొంది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ ఆదివారం భారత జాతీయ భద్రతా సలహాదారుడు అజీత్ డోభాల్‌తో మాట్లాడారు. రెండుదేశాలూ సంయమనంతో వ్యవహరిస్తూ చర్చలు, సంప్రదింపుల ద్వారా విభేదాలను పరిష్కరించుకుంటాయని వాంగ్‌యీ ఆశాభావం వ్యక్తంచేశారు. భారత్, పాక్‌లు రెండూ తమకు సరిహద్దు దేశాలేనని గుర్తుచేశారు. పహల్గాం ఘటన సహా అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని చైనా వ్యతిరేకిస్తుందన్నారు. యుద్ధం చేయడానికి తాము అనుకూలం కాదని, పహల్గాం దాడిలో వాటిల్లిన ప్రాణనష్టం తర్వాత ఉగ్రవాదులపై పోరాడాల్సి వచ్చిందని డోభాల్ ఈ సందర్భంగా చెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్‌తోనూ వాంగ్‌యీ మాట్లాడారు.

**కాల్పుల విరమణ.. ఉద్రిక్తత తగ్గింపుపై భేటీ**

కాల్పుల విరమణ, అనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో)లు పాల్గొంటారు. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తత తగ్గించడం వంటి కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

**ప్రధాని ఉన్నతస్థాయి సమీక్ష**

శనివారం రాత్రి పాక్ కాల్పుల ఉల్లంఘనకు పాల్పడిన తర్వాత తొలిసారిగా ప్రధాని మోదీ తర్వాత ఆదివారం తన నివాసంలో అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జైశంకర్, త్రివిధ దళాధిపతులతో సమీక్ష జరిపారు. సరిహద్దుల్లో తాజా పరిస్థితిని జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజీత్ డోభాల్ వివరించారు.

**విరమణకు కట్టుబడి ఉన్నాం: పాక్**

భారత్‌తో కాల్పుల విరమణకు విశ్వాసపూర్వకంగా కట్టుబడి ఉన్నామని పాక్ తెలిపింది. తమ దళాలు బాధ్యత, సంయమనాలతో వ్యవహరిస్తున్నాయంది.



# అమరవీరుడికి కన్నీటి వీడ్కోలు

**అధికార లాంఛనాలతో జవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు**

**ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ నివాళులు**

**వ్యక్తిగతంగా పవన్ కల్యాణ్ రూ.25 లక్షల సాయం ప్రకటన**

అనంతపురం : ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొని కశ్మీర్‌లో వీరమరణం పొందిన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన అగ్నివీర్ మురళీనాయక్‌కు ప్రజలు కన్నీటితో వీడ్కోలు పలికారు. తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్థుల శోకసంద్రం మధ్య సైనిక లాంఛనాలతో ఆదివారం అంత్యక్రియలు పూర్తి చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ కళ్లితండాకు చేరుకుని మురళీనాయక్‌కు నివాళులు అర్పించారు. ఆయన తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మురళీనాయక్ చిన్నప్పటి నుంచే సైన్యంలో చేరతానని చెప్పేవాడని, జాతీయ జెండా కప్పుకొనే చనిపోతానని పదేపదే పేర్కొనేవాడని స్నేహితులు గుర్తు చేసుకున్నారు. అమరవీరుడికి నివాళి అర్పించేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వేలమంది తరలివచ్చారు.

**అన్ని విధాలుగా ఆదుకుంటాం**

మురళీనాయక్ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మురళీనాయక్ ఏకైక సంతానం. ఆయన మరణంతో వారు ఒంటరిగా మిగిలిపోయారు. వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.50 లక్షలు ఆర్థిక సాయం చేయనున్నట్లు ప్రకటించారు. 5 ఎకరాల పొలం, 300 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతోపాటు వ్యక్తిగతంగా తాను రూ.25 లక్షలు అందిస్తానని పవన్‌కల్యాణ్ ప్రకటించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ మురళీనాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు. జిల్లా కేంద్రంలో జవాన్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.



# నేడు సాగర్‌కు సుందరీమణులు


(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం విశ్రాంతి తీసుకున్నారు. రాష్ట్రంలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల్లో సుందరాంగుల సందర్శన సోమవారం నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో భాగంగా ఆసియా దేశాలకు చెందిన దాదాపు 30 మంది అందగత్తెలు నాగార్జునసాగర్‌కు వెళ్తున్నారని అధికారులు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం సాగర్ వద్ద ఏర్పాట్లు పూర్తి చేసింది.

**కృష్ణానది ఒడ్డున అందాల భామలు**

మిస్‌వరల్డ్ పోటీదారులు సోమవారం సాయంత్రం 4 గంటలకు నాగార్జునసాగర్‌లో కృష్ణానది ఒడ్డున ఉన్న విజయవిహార్ అతిథిగృహానికి చేరుకుంటారు. ఇక్కడ, నాగార్జునసాగర్ డ్యాం, కృష్ణా నది కనిపించేలా వెనుకభాగంలో వీరి ఫొటోషూట్ ఉంటుంది. అనంతరం 5 గంటలకు బుద్ధవనం ప్రాజెక్టుకు వెళతారు. అక్కడ వీరికి లంబాడా కళాకారులు నృత్యంతో స్వాగతం పలుకుతారు. మొదట బుద్ధుని పాదాలకు నమస్కరించాక మహాస్తూపం మెట్లపై కూర్చుని ఫొటోలు దిగుతారు. అనంతరం ఈ ప్రాంత విశిష్టత గురించి బుద్ధవనం కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి వివరిస్తారు. తర్వాత స్తూపం లోపలికి వెళ్లి బౌద్ధ భిక్షువులతో కలిసి ధ్యానం చేస్తారు. అనంతరం జాతకవనాన్ని సందర్శిస్తారు. అక్కడ ఎల్‌ఈడీ తెరపై తెలంగాణలో బౌద్ధం, బుద్ధుడి జీవితం గురించి వీడియో ప్రదర్శన వీక్షించి.. తర్వాత విందులో పాల్గొంటారు.

# అంబేద్కర్ అందరి వాడు



**ఇందిరమ్మ రాజ్యంలోనే ఇల్లు వచ్చాయి**

**అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కడియం**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: భారత రత్న, రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరి వాడని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండలం కేశవనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారత దేశం నేటికి ఐక్యంగా ఉందంటే, భిన్నత్వంలో ఏకత్వం కొనసాగుతుందంటే దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మాత్రమేనని వివరించారు. దేశంలోని అన్ని మతాలకు, కులాలకు, వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించారాని తెలిపారు. సమాజంలో అంటరాని తనాన్ని, కులవివక్షకు గురవుతున్న వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. ఆ రిజర్వేషన్ల ద్వారానే విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయా లలో ఎదగగలు గుతున్నామని తెలిపారు. సమ సమాజ స్థాపనకు కృషి చేసిన అంబేద్కర్ పీడీత వర్గాల ఆరాధ్య దైవమని అన్నారు. కేవలం చదువుతోనే మన జీవితాలలో మార్పు వస్తుందని, ఉన్నత చదువులు చదివి పోటీ ప్రపంచంలో నిలబడే విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. కేశవనగర్ చిన్న గ్రామం అయినా రాజకీయంగా నాకు అండగా నిలబడుతుందని అన్నారు. 25ఏళ్ల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కేశవనగర్ గ్రామానికి రోడ్డు వచ్చిందని, ఇల్లు వచ్చాయని కడియం తెలిపారు. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలోని ఇందిరమ్మ రాజ్యంలోనే ఇల్లు వచ్చాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అని ఉదరగొట్టి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఏద్దేవా చేశారు. త్వరలోనే పెద్దపెండ్యాల నుండి కేశవనగర్ బీటి రోడ్డు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహా కమిటీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

మధిర, మే 11 వాయిస్ టుడే: మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పదవ తరగతి ఇంటర్ పరీక్షా ఫలితాలలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న విద్యార్థిని విద్యార్థులను ఆదివారం పట్టణంలోని అభిరామ్ టవర్స్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో సేవా సమితి సభ్యుల సమక్షంలో ఆలా ఆరోగ్య వర ప్రసాదరావు ఆర్థిక సహకారంతో మెరిట్ విద్యార్థులను మెమొంటో మెడల్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈరోజు మదర్స్ డే సందర్భంగా మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు గారి అమ్మగారు సావిత్రి గారు జ్ఞాపకార్థంగా మెరిట్ విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్

ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మొదటి తృతీయ తృతీయ స్థానాలు సాధించడంలో ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర కీలకమైనదని తరువాత స్థానం ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థి నైపుణ్యతను గుర్తించి వారి తగ్గట్లు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠాలు బోధించడం వలన విద్యార్థులు ర్యాంకులు సాధించడం జరుగుతుందని ముఖ్యంగా పట్టణంలోని భరత్ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు జిల్లా ర్యాంకు సాధించడం కరస్పాండెంట్ శీలం వెంకటరెడ్డి విద్యాలత ప్రత్యేక శ్రద్ధ విద్యార్థులపై ఉండటం వలన జిల్లా స్థాయి ర్యాంకులు 100కు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి కూడా ఉందని అభినందించారు.

ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, మువ్వా రామకృష్ణ,మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, లింగంపల్లి అప్పారావు, కష్టాల సతీష్, పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, సామినేని రామనాథం, ఏలూరి దుర్గాప్రసాద్, గాలి ప్రసాద్, చెడే రామకృష్ణారావు,నేరెళ్ల శ్రీనివాసరావు, చల్ల సత్యనారాయణ, పబ్బతి జగదీష్ (ఆర్టిఏ ఏజెంట్), మాచర్ల శ్రీనివాసరావు, భరత్ స్కూల్ ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, జల్లా రాధాకృష్ణమూర్తి, ఒట్టే సైదులు, రహీం, చలువది కృష్ణమూర్తి (ఆర్టీసీ ఎంప్లాయిస్ రిటైర్డ్), నకిరికంటి గోవిందు, ఎస్కే మౌలాలి, వేముల నవీన్ కుమార్, బాహటం శ్రీనివాసరాజు, కొత్తూరు నరసింహారావు, పసుమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సాయం..

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 11 : బోయిన్పల్లి మండల కేంద్రంలోని ముగ్గురు కుటుంబాలకు మూడు వేల రూపాయల చొప్పున యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు.ఇటీవల కాలం లో బోయినపల్లి మండల కేంద్రంలో మరణించిన సందరగిరి రాకేష్ , లక్ష్మీ బాయి కుటుంబాలకు, అనారోగ్యంతో బాధపడుతున్న మ్యాన రమేష్ కుటుంబానికి ఒక్కో కుటుంబానికి 3000/-రూపాయలు బోయినపల్లి యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ మిత్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన మాధవుని లక్ష్మి రామరాజు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 11 : బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లె కు చెందిన మరాఠి రాజు రజిత దంపతుల కుమారుడు హర్ష వర్ధన్ నవోదయ లో సీట్ సాధించినందుకు మెమెంటుతో పాటు నూతన డ్రెస్ ను చెన్న మాధవుని లక్ష్మి రామరాజు బహుక రించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని సూచించారు.

## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం, మే 11 ( వాయిస్ టుడే ) : నా బిడ్డను బతికించండయ్యా. రేక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం ఆదుకోండయ్యా. అని వైరా పాత తండాకు చెందిన ఆటో డ్రైవర్ బానోత్ సైదులు చేసిన విజ్ఞప్తికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెంటనే. స్పందించి ఆ కుటుంబానికి కొండంత భరోసానిచ్చారు. ఆటో డ్రైవర్ బానోతు సైదులు కుమారుడైన ఏడేళ్ల ఉపేందర్ బోన్ మ్యారోకు సంబంధించిన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతుండగా. అతడి తల్లిదండ్రులు పది రోజుల కిందట ఎంపీ రఘురాం రెడ్డిని కలిసి వివరించి. చికిత్స చేయించేందుకు తమకు ఆర్థిక స్థోమత లేదని వివరించారు. వారి గోడు విని, అనారోగ్యంతో బాధపడుతున్న ఆ పసి బాలుడి బాధను చూసి.. ఎంపీ చలించారు. వెంటనే ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్(పీఎంఆర్ ఎఫ్)కు దరఖాస్తు చేయించి, ప్రత్యేక శ్రద్ధతో ఢిల్లీలోని కార్యాలయ సంబంధిత అధికారులను సంప్రదించి. బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ శస్త్ర చికిత్స కోసం రూ. 3లక్షల ఎల్ఓ సీ పత్రం మంజూరు చేయించారు. ఈ మేరకు ఎంపీ ఆదివారం తన నివాసంలో సదరు ఆటో డ్రైవర్ కుటుంబానికి అందజేశారు. ఆ బాలుడి ఆపరేషన్. విజయవంతం కావాలని, వారి ఇంట మళ్లీ ఆనందాలు విరబూయాలని ఈ సందర్భంగా ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తులకు సన్మానం



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 11 : వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామన్నపేట లోని ఇద్దరు వృద్ధులకు తోట యమున వయస్సు85 సంవత్సరాలు మరియు గౌరోజు ఆగమ్మ 93 సంవత్సరములు కలిగిన ఇద్దరు వృద్ధ మహిళ లను ట్రస్టు ఆధ్వర్యంలో శాలువా కప్పి మొక్కను అందజేస్తూ ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రష్టి డాక్టర్. ఏ .రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అమ్మ అంటే మనం కడుపులో ఉన్నప్పుడు కాళ్లతో తన్నిన సంతోషంగా భరించేదనీ,తను తిన్న తినకపోయినా తన పిల్లల కడుపు నింపాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరుకునేదే తల్లి అలాగే మనము చిన్నతనంలో పక్కలో మాలమూత్ర విసర్జనలు చేసిన వాసన అనుకోకుండా శుభ్రపరిచి తన ఒడిలో హత్తుకొని పడుకొని ఉండేది అని,మనము వారు వృద్ధులైన తర్వాత వాళ్లు లేవలేక పడుకొని దాహం అవుతుంది మంచినీరు తీసుకురమ్మని అంటే చేతులు వణుకుతూ గ్లాస్ లో నీళ్లు పక్కలో పడితే ఏందమ్మా పక్క మొత్తం తాడుపావని ఆగ్రహించిన బాధలో చెప్పక ఓదార్పుగా ఉండేదే అమ్మ అని, కానీ ఈ రోజుల్లో తల్లిని భారం అనుకుని వృద్ధాశ్రమం చేర్పించడం జరుగుతున్నదనీ ఇది సరియైన పద్ధతి కాదని ఆలోచించి తల్లిని ఒక దేవతగా చూడాలని రాజేంద్ర ప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తోపాటు ఆర్గనైజర్ శ్రవణ్, రామ శ్రీను, తోట స్వాతి, గౌరోజు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### ఏ జే రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 11: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ విధానాలను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. భద్రాచల పట్టణ సిఐటియు పట్టణ కమిటీ సమావేశం ఎస్ అజయ్ కుమార్ అధ్యక్షతన కామ్రేడ్ బండారు చంద్రరావు భవన్లో జరిగింది. ఈ దేశవ్యాప్త సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలతో పాటు రాష్ట్ర కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు లాభం చేస్తూ కార్మిక ఉద్యోగులను దెబ్బతీస్తోందని, ఇటువంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పని గంటలను పెంచుతోందని జీతాలు తగ్గిస్తుందని కార్మికులకు ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను తీసివేస్తోందని అన్నారు. కావున కార్మికులు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ 20వ తేదీ స్థానిక ఎండిఓ కార్యాలయం నుండి ప్రదర్శన ఉంటుందని అందులో కార్మికులు ఉద్యోగులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, సంద్ర భూపేందర్, గుమ్మడి నాగరాజు, ఎన్ వెంకటలక్ష్మి, పి శివకుమారి, యు రమా, చంటి, ఎన్ సంతోష్, టీ ముత్తయ్య, జె ప్రసాద్, అప్పారి రాము, పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, మే 11 (వాయిస్ టుడే ) : ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలందరూ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మంగాపురం తండా తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.



## హెూప్ ఆఫ్ హంగర్ ఆధ్వర్యంలో తోపుడు బండి, వీల్ చైర్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకకురాలు ఆలేఖ్య గారి ఆధ్వర్యంలో కందుకూరి రేఖకు తోపుడు బండి, వికలాంగుడు బాల్ రెడ్డి కి వీల్ చైర్ మాజీ ఎమ్మెల్యే గారి చేతులమీదిగా అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మానవత దృక్పథంతో సమాజ సేవ చేసే అదృష్టం కొంతమందికే దక్కుతుందన్నారు..హెూప్ ఆఫ్ హంగర్ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య నియోజకవర్గంలో విద్యార్థులకు, వృద్దులకు, వికలాంగులకు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం చేస్తూ పేదలకు చేయూతగా నిలుస్తుంది అన్నారు..భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తూ పేదప్రజలకు అండగా నిలువలని వ్యవస్థాపకురాలు ఆలేఖ్య,భర్త రవికుమార్,తండ్రి వెంకటేశ్వర్ రావు గార్లకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## భారత సైన్యానికి వెన్నుగా నిలుద్దాం ఐకమత్యాన్ని చాటుదాం ఉగ్రవాదంపై పోరాటం చేద్దాం

కుత్బుల్లాపూర్ మే (వాయిస్ టుడే): ఎస్సార్ నాయక్ నగర్ లో ఆలూరీ వెంకట శేషాచారి గుబ్బల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జై భారత్ ఉగ్రవాదం నశించాలి.

పాకిస్తాన్ డౌన్ డౌన్..

మురళి నాయక్ జోహార్..

సచిన్ యాదవ్ రావు జోహార్... అంటూ నినాదాలు చేశారు.సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో భారత సైన్యానికి మద్దతుగా పోరాటం చేస్తున్న సైనికులకు పెద్దమ్మ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని భారత సైన్యం క్షేమంగా ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం వీర మరణం పొందిన భారత సైనికులు మురళి నాయక్ మరియు సచిన్ యాదవ్ రావు మద్దతుగా ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలియజేశారు. భారతదేశ ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వీర జవాన్ల ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ,గుబ్బల లక్ష్మీనారాయణ ఆలూరీ వెంకట శేషాచారి, వై.రాజ్ గోపాల్ రెడ్డి, పివి భాస్కర్ రెడ్డి, శ్యామ్, చైతన్య, ప్రభాకర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, పితాని ప్రసాద్,, రాజబాబు,ప్రసాద్ %శ్రీ%కృష్ణంరాజు, మహేందర్ రెడ్డి శ్రీధర్ ,శ్రీనివాసు, శివప్రసాద్, సోమేశ్వరరావు, ప్రవీణ్,శ్రీహరి గోవిందస్వామి ,కిషోర్, శోభ, నాగలక్ష్మి, సంధ్య, విజయ,లక్ష్మి, అత్యధిక సంఖ్యలో బాల బాలిక లు తదితరులు పాల్గొన్నారు.



## బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీలలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు శ్రీధర్ బాబు నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది అన్నారు.. ప్రజా సంక్షేమం కోసం, ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు...



## శ్రీశైలం ప్రధాన అర్చకులు సంతోష్‌కి శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ ఆహ్వానం

చేవెళ్ల.. మే 11(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రావాలని ఆదివారం శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ప్రధాన అర్చకులు సంతోష్ ని అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రాజు మరకత శివాలయం చరిత్రను సంతోష్ కి వివరించి, ఆలయ చరిత్ర పుస్తకాలను ఆయనకు అందజేశారు. దయాకర్ రాజు మాట్లాడుతూ సమయం చూసుకొని శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి తప్పకుండా వస్తానని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తానని అర్చకులు సంతోష్ తనకు తెలిపినట్టు పేర్కొన్నారు.



## రాములు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలి

**పది లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**

- **కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**
- **ఉపాధి హామీ పథకం అనుసరించి నష్టపరిహారం ఇవ్వాలి**
- **సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు డా:కాయితి శంకర్**

రాయికల్ (వాయిస్ టుడే) : రాయికల్ మండలంలోని వీరపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలి ఏగోలపు రాములు ఉపాధి హామీ పని చేస్తూ ఉండగా హార్ట్ ఎటాక్ రావడంతో మరణించారు రాములు కుటుంబాన్ని సమతా సైనిక దళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా:కాయితి శంకర్ ప్రధాన కార్యదర్శి మెట్టు దాసు లు పరామర్శించారు ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు

ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టంలో పేర్కొన్నట్లు అన్ని రకాల సౌకర్యాలు పని వద్ద ఏర్పాటు చేయాలని సరైన సౌకర్యాలు లేక అనారోగ్యానికి గురైనక కార్మికులు అనేక ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన అన్నారు మరియు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాములు అత్యంత దయనీయ పేదరికంలో ఉందని అతని కుటుంబానికి తక్షణమే ఆదుకుంటూ 10 లక్షల ఎక్స్ గ్రెసియా తో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు మరియు ఉపాధి హామీ చట్టంలో పేర్కొన్నట్లు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు టెంట్లు, వైద్య సౌకర్యాలు మరియు సురక్షిత త్రాగునీరు అందుబాటులో కూలీలకు అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులు ఉపాధి హామీ పథకం నిర్వహణ కూలీల సౌకర్యాల పట్ల ప్రత్యేకమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమతా సైనిక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు దాస్ మాట్లాడుతూ విరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతోపాటు ప్రత్యేకమైన ఉపాధి కల్పన అవకాశాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో ముక్కెర నరేష్ , చింతకుంట సాయికుమార్, నర్సయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భారజల కేంద్రం నందు పోలీసుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే11: ఆదివారం ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురం నందు గల హెవీ వాటర్ ప్లాంట్ నందు మాకు డ్రిల్ ను నిర్వహించడం జరిగింది. 10.05.2025 శనివారం నాడు హెవీ వాటర్ ప్లాంట్ నందు ఈ మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగింది.ఏదైనా అత్యవసర సమయంలో ఆకస్మిక దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సందర్భానుసారంగా రక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలియపరుస్తూ ఈ మాక్ డ్రిల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ రవీందర్ రెడ్డి వెల్లడించారు.భారజల కేంద్రంలో ఉద్యోగులు పనిచేసే చోట కాలనీలో నివసించే వారి కుటుంబాలు అత్యవసర సమయంలో అలారం సిస్టంను వినియోగించినప్పుడు పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్ కుమార్ , ఎస్డిపిఓ మణుగూరు రవీంద్ర రెడ్డి , అశ్వాపురం సిఐ జి అశోక్, ఎస్ఐ మధు ప్రసాద్ సిఐఎస్ఎఫ్ సిబ్బంది అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు రాజ్యాధికారం సాధించాలి

**సమాజంలోని ఇతర వర్గాలకు ఆదర్శంగా నిలవాలి**

**ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోగలుగుతాం...**

**మట్టపల్లి కాపు సత్రంలో మహా అన్నదానం ప్రారంభం.**



సూర్యాపేట /మట్టపల్లి :మే 11(వాయిస్ టుడే ప్రతినిధి): సమాజంలోని మున్నూరు కాపులు ఇతర వర్గాలకు ఆదర్శంగా నిలవాలని మట్టపల్లి నిత్య అన్నదాన సత్ర కమిటీ అధ్యక్షులు తోట వెంకయ్య నాయుడు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం మట్టపల్లి క్షేత్రంలో.... శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు సంఘం సత్రం లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న మహా అన్నదానంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపులు రాజ్యాధికారం సాధించేందుకు ఐక్యంగా ఉండాలన్నారు. సమాజంలోని బహుజన కులాలను కలుపుకొని రాజ్యాధికారం సాధించే దిశగా పోరాటాలు చేయాలన్నారు. శ్రీకృష్ణదేవరాయ వారసులుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు. మట్టపల్లి లోని మున్నూరు కాపు సంఘ సత్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు దాతలు సహకరించాలని కోరారు.

కాపుల సత్రంలో గదుల నిర్మాణం, కళ్యాణ మండపం, చేయడంతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పనకు పాటుపడాలని అన్నారు. హుజూర్ నగర్, కోదాడ, నియోజకవర్గాలతో పాటు ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లాలోని గురజాల నియోజకవర్గంలోని ఎంతోమంది మున్నూరు కాపుల ఆర్థిక సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల బంధువుల సహకారంతోనే మహా అన్నదానం సమర్ధవంతంగా నిర్వహించామన్నారు. అనంతరం సత్రంలోని శ్రీకృష్ణదేవరాయల... మాజీ సర్పంచ్ బజ్జూరు వెంకట నరసయ్య విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది అపెక్స్ కౌన్సిల్ మెంబర్ వుసా రఘు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు, సత్ర కమిటీ కోకన్వీనర్ ఆకులు నాగేశ్వరరావు, పసుపులేటి ఆదినారాయణ, పొట్ట జగన్మోహన్రావు, పాడి కాశయ్య బజ్జూరి విజయ, వెంకట నారాయణ, రామిశెట్టి విజయ, మాధవి,, దవనం పద్మ, బుల్లబ్బాయి, కూరాకుల సాంబయ్య అచ్యుతరావు, కిలారు కాశి కొప్పుల బుల్లయ్య, శాసనాల నాగ సైదయ్య, దవనం నాగేశ్వరరావు, తోట బిక్షం. కాల్వ వెంకటేశ్వరరావు, కస్తూరి రాములు, పొట్ట జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మను దర్శించుకున్న కేటీఆర్



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామం లో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని ల కళ్యాణం సందర్బంగా ఆదివారం మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ ఎల్లమ్మ ను దర్శించుకున్నారు. కేటీఆర్ ను గౌడ సంఘ సభ్యులు పందిర్ల శ్రీనివాస్ గౌడ్, బత్తిని శ్రీధర్ గౌడ్ మాజీ ఎంపీపి దంపతులు పిల్లి రేణుక కిషన్ గౌడ్ లు శాలువ తో సన్మానించారు. కేటీఆర్ వెంట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, బొప్పపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## శ్వేతార్కలో నరసింహ స్వామి జయంతి వేడుకలు



కాజీపేట, వాయిస్ టుడే: కాజీపేట విష్ణుపురి లో కొలువై ఉన్న శ్రీ స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో తెలంగాణలో ఎక్కడ లేనటువంటి ప్రహల్లాద నరసింహ స్వామి వారికి నృసింహ జయంతి వేడుకలు ఆదివారం సర్వాంగ సుందరంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి మంగళస్నానం పంచామృత పంచవర్ణ పానకఅభిషేకం మరియు పాలాభిషేక సహస్ర ధార ఏకధారాభిషేక అభిషేకం నిర్వహణ జరిగింది. అనంతరం అలంకరణ హారతి నరసింహ స్వామి మూలమంత్ర హవన కార్యక్రమం యాగశాల యందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ పాల్గొన్నారు. మరియు దేవాలయ అర్చకులు రోహిత్ శర్మ, హరికృష్ణ స్వామి, మనోజ్ త్రిపాటి, ఆనంద్ కుమార్ త్రిపాటి దేవాలయ కార్యకర్తలు లక్ష్మి, శీనమ్మ, వెంకట సాయి తేజ, అరుణాదేవి, సుప్రజ, పాక పవన్ కుమార్, తుమ్మ శ్రీనివాస్, సాయిరాం పలువురు భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాద వితరణ మరియు అన్నపూర్ణ భవన్‌లో అన్నదానాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమలో దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, పిఆర్ఓ మనీ, గంటా శ్రీనివాసరావు, పద్మ, రమేష్, లక్క సాత్విక్ తదితరులు పాల్గొన్నారని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ తెలిపారు.



## ముంబాయిలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు ఘన సన్మానం

వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి కోరుట్ల మే11: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త,రక్తదాన సంధానకర్త,ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి సభ్యులు మరియు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుడ్ల మహేందర్ మాట్లాడుతూ...... గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు.కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి,నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.

ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని,ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త,రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు. ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ,మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి అధ్యక్షులు గుడ్ల మహేందర్, ఉపాధ్యక్షులు పిట్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చింతగింది ప్రసాద్, ఉప కార్యదర్శి కట్టెకోల రఘునాథ్, నల్ల రాజు,కోశాధికారి భాస రాజ్ కుమార్,అల్లే అశోక్,ఆడెపు రాజు, అవధూత ప్రకాష్, రాంపల్లి మహేష్, కటకం వినోద్, అందే లక్ష్మీరాజం,గోనె ప్రతాప్,గుద్దేటి నారాయణ,గుద్దేటి గణేష్ మరియు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన బారత ఆర్మీ జవాన్లకు జోహార్లు

## అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: అమరులైన భారత ఆర్మీ సైనికుల కు నివాళులు అర్పిస్తూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి నంది విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు రాములు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉవ్వొత్తులను వెలిగించి చేతభూని గాంధీ విగ్రహం నుండి దేవిగ్రహం వరకు కాలీ నడకన నడుస్తూ జై జవాన్,,, జై కిసాన్,,,,, అమరులైన భారత సైనికులకు జోహార్ జోహార్లు, పాకిస్తాన్ గుండాల్లారా ఖబర్దార్,,,,ఖబర్దార్,,,, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ కు చెందిన ఆర్మీ పెంచిపోషించే ఉగ్రవాదులు భారత దేశానికి చెందిన అమాయకులైన హిందువులపై ఆ కారణంగా దాడి చేసి 30 మందికి పైగా హతమార్చి యుద్ధానికి కారకులయ్యారని భారత ఆర్మీ పిఓకే లో ఉన్న ఉగ్రవాదులను లక్ష్యంగా దాడి చేసి ఉగ్రవాదులను హతమార్చితే పాకిస్తాన్ ఆర్మీ కేవలం భారత పౌరుల పై దాడులు చేస్తూ అమాయకులను చంపిందని ఆయన ఆరోపించారు.

అమెరికా అధ్యక్షులు కల్పుల విరమణకు ఇరుదేశాలను ఒప్పిస్తే అందుకు ఒప్పుకొని మళ్లీ ఫాక్ ఆర్మీ అకారణంగా భారత్ బార్డర్లో అమాయకులపై కాల్పుపు జరిపి చంపి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంగించిన పాకిస్తాన్ పై ఐక్యరాజ్యసమితి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిల్ల లింగం గౌడ్ మాట్లాడుతూ మాటకు కట్టుబడి ఉండని పాకిస్తాన్ పై ఐక్యరాజ్యసమితి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల నిర్మూలనకు ఐక్యరాజ్యసమితి ఉక్కు పాదం మోపాలని అన్ని దేశాలు అందుకు తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కొవ్వొత్తుల ప్రదర్శనలో పట్టణ మైనార్టీ అధ్యక్షులు నవాబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందికిషన్, మేగీ నరసయ్య, గంట వెంకటేష్ గౌడ్ గడ్డం జితేందర్, శ్రీనివాస్ గౌడ్, మిర్యాల్కర్ రాజేష్, వడ్ల రవి కమ్మరి కిష్టయ్య, బుచ్చిలింగు సంతోష్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, రమేష్ గౌడ్ వరదవిల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.